విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 29 డిసెంబర్ 2024 8 పేజీలు

జిల్లాలో తగ్గిన నేరాలు

- 50 శాతానికి పడిపోయిన క్రైం రేట్
- గంజాయి, మత్తు పదార్థాల వినియోగంపై ఉక్కుపాదం
- నేర పరిశోధనలో ఆధునిక టెక్నాలజీ వినియోగం
- ట్రాఫిక్ రూల్స్ కఠినంగా అమలు చేస్తాం
- వార్షిక క్రైం బుల్లెటెన్‌ను విడుదల

విశాలాంధ్ర -ఒంగోలు: 2024 సంవత్సరంలో జిల్లాలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని జిల్లా ఎస్పీ దామోదర్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఎస్పీ వార్షిక క్రైమ్ బులిటెన్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో 2023కు సంబంధించి 4233 నేరాలు జరిగితే 2024లో 2083 నేరాలు మాత్రమే నమోదు అయ్యాయన్నారు. 50 శాతం పైగా నేరాలు తగ్గాయి అన్నారు. 2023లో 46 మర్డర్లు నమోదు కాగా 2024 లో 27 మర్డర్లు మాత్రమే నమోదయ్యాయన్నారు. అలాగే 2023లో 30 కిడ్నాప్‌లు జరగగా 2024 లో 23 మాత్రమే నమోదయ్యాయన్నారు. అలాగే రేప్‌లు 2023 లో 81 నమోదు కాగా, 2024లో 64 మాత్రమే నమోదు అయ్యాయన్నారు. అలాగే మహిళలు, చిన్నపిల్లలకు సంబంధించిన కేసులు 2023లో 1046 నమోదు కాగా, 2024లో 807 మాత్రమే నమోదు అయ్యాయన్నారు. అలాగే దొంగతనాలకు సంబంధించి 619 కేసులు నమోదు కాగా వాటిలో 327 కేసులను ఛేదించడం జరిగిందన్నారు. ఈ కేసుల ద్వారా రూ. రెండు కోట్ల 94 లక్షల 30 వేల 630 విలువైన సొత్తును, నగదును రికవరీ చేయడం జరిగిందన్నారు. అలాగే

మిగతా 2 లో ...

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు శ్రీడోలా బాలవీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర-జరుగుమల్లి : అర్హులకు న్యాయం, అక్రమార్కులపై చర్యలు తీసుకువేలా భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు శ్రీడోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పునరుద్ఘాటించారు. శనివారం జరుగుమల్లి మండలం నందనవనంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జిల్లా: కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియాతో కలిసి ఆయన పాల్గొన్నారు. స్థానికుల నుంచి ఆర్జీలు, ఫిర్యాదులను వారు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "మీకోసం" కార్యక్రమాలలో వస్తున్న అర్జీలలో 70 శాతం వరకు రెవెన్యూకు సంబంధించినవే కావడంతో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఈ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వచ్చే నెల 8వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు ఉంటాయని, అవసరమైతే వీటిని పొడిగించే విషయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములు కలిగిన బలహీనులపై బలవంతుల దౌర్జన్యాలను ఎట్టి పరిస్థితులలోనూ సహించబోమన్నారు. జిల్లాలో లక్షా ఎనభై వేల ఎకరాలలో జరిగన ఫ్రీహోల్డ్ క్రింద 17 వేల ఎకరాలలో

మిగతా 2 లో ...

వైసీపీ కార్పొరేటర్‌వి అబద్ధపు కేసులు

- కావాలని బట్టలు చించుకొని రిమ్స్ కు
- పెత్తనం చేయి జారిందని ఊర్ష్యం
- అవినీతి బాగోతాన్ని బట్టబయలు చేస్తాం
- టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల ధ్వజం

విశాలాంధ్ర -ఒంగోలు: రాష్ట్రంలో అధికారం మారి, తమ చేతుల్లో నుండి పెత్తనం జారిపోయిందనే నెపంతో ఒంగోలు కార్పొరేషన్ 32 వ డివిజన్ కార్పొరేటర్ తాటి కృష్ణ లత, ఆమె భర్త సుబ్బయ్యలు అబద్ధపు కేసులు నమోదు చేశారని 32, 34 డివిజన్ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ధ్వజమెత్తారు. ఒంగోలులోని గద్దలగుంటపాలెం ఆరామ క్షేత్రంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీడీపీ 34 డివిజన్ అధ్యక్షుడు తోటకూర కృష్ణమూర్తి మాట్లాడుతూ వైసిపి కార్పొరేటర్ చేసే అవినీతి కార్యాలకు అడ్డుపడుతున్నామని నెపంతో తమపై తప్పుడు కేసులు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులో సంబంధం లేని వారిని ఇరికించాలన్నారు. ఐదు సంవత్సరాల క్రితం వైసీపీ అధికారంలోకి రాకముందు రేకుల ఇంటిలో ఉండే కార్పొరేటర్, నేడు నాలుగు అంతస్తుల భవనం ఎలా కట్టారని ప్రశ్నించారు. లేకుండా

మిగతా 2 లో ...

ఘనంగా సీపీఐ శత వసంతోత్సవాలు

కళ్లిఫలం,కూచినపూడిల్లో పార్టీ జెండాలు ఆవిష్కరించిన జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - నిజాంపట్నం : పేద, బడుగు, బలహీన వర్గాలు, కార్మికలు, కర్షకుల కోసం భారత కమ్యునిస్టు పార్టీ (సీపీఐ) నిరంతర పోరాటాలు చేస్తుందని సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 100వ జయంతి ఉత్సవాలను శనివారం మండలంలోని కళ్లిఫలం, కూచినపూడి గ్రామాలలో ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరై తన్నీరు సింగరకొండ సీపీఐ జెండాలను ఎగురవేసి స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజలు కోసం పోరాటలు చేస్తు ప్రజలను చైతన్యవంతులను చేసిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు.కార్మికులు తమ హక్కుల కోసం పోరాడుతూ ఉంటే కార్మిక వర్గానికి సీపీఐ పార్టీ అండగా నిలిచి హక్కుల సాధనకై ఎన్నో పోరాటాలు చేసిందన్నారు.భూమి లేని నిరుపేదల కోసం భూ పోరాటాలు చేసి లక్షలాదిమంది నిరుపేదలకు భూములు అప్పగించి సమస్యల పరిష్కారానికి సీపీఐ పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ముందు నిలిచి పోరాడే పార్టీ భారత్ కమ్యూనిస్టు పార్టీ అన్నారు.పోరాటమే స్ఫూర్తిగా భావితరాల భవిష్యత్తు కోసం పేదల హక్కుల కోసం మరిన్ని పోరాటాలు చేయడానికి సీపీఐ నేతలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నంబూరు సత్యం, రేపల్లె నియోజకవర్గ నాయకులు కొక్కిలగడ్డ రాజు, నిజాంపట్నం మండల నాయకులు కంతేటి శ్రీనివాసరావు, బొర్రా నాగమల్లేశ్వరరావు, ఉప్పు చంద్రయ్య, కంటేటి నాగమయ్య, ఉప్పు చిన్న అంకాలు, ఉప్పు వేదాంతం, ఉప్పు నారాయణ, దుర్గమ్మ, సూరమ్మ, కోటయ్య, కొమరగిరి, తిరుపతయ్య, లక్ష్మి, సరోజినీ, ఏఐఎస్ఎఫ్ నాయకులు తన్నీరు ర్యాన్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని కానిస్టేబుల్ నిరసన

విశాలాంధ్ర-మార్కాపురం : తనకు న్యాయం చేయాలని ఎర్రగొండపాలెం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బుక్యా శంకర్ నాయక్ శనివారం సాయంత్రం మార్కాపురంలోని ఎక్సైజ్ ఏఈఎస్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3వ తేదిన తమ ఎర్రగొండపాలెం సీఐ ఫోన్కాల్ ఆదేశాల మేరకు మండలంలోని అమానిగుడిపాడు గ్రామానికి వెళ్ళి లిక్కర్ అమ్ముతున్న వ్యక్తులను పట్టుకోవాలని ఆదేశించారు. దీంతో తాను తమ డ్రైవరు స్కూటీపై తీసుకుని గ్రామానికి వెళ్ళాను. ఒక వ్యక్తి దగ్గర రెండు బాటిళ్ళు స్వాదీనం చేసుకున్నాను. ఈ విషయంను మా సీఐకి ఫోన్లో తెలువగా వారి ఆధార్ కార్డులు, వ్యక్తిని తీసుకుని రమ్మని చెప్పాడు. మళ్ళీ కాసేపటికి సీఐ ఫోన్ చేసి ఆ వ్యక్తిని అక్కడే వదిలిరమ్మని చెప్పడంతో వచ్చాను. కాసేపటికి మా స్టేషన్ కానిస్టేబుల్ ఫోన్‌చేసి సీఐ 'ముద్దాయిని తీసుకుని తొందరగా స్టేషన్కు రమ్మంటున్నాడని చెప్పాడు. సీఐ అక్కడే ముద్దాయిని వదిలేసి రమ్మన్న విషయంను మా కానిస్టేబుల్కు చెప్పాను. వెంటనే నేను స్టేషన్కు వెళ్ళాను. మా సీఐ నీకు మార్కాపురంకు పాస్పోర్టు ఇచ్చాడు. వెంటనే వెళ్ళమన్నాడు. నేను ఏం తప్పుచేశాను. ఎందుకు వెళ్ళాలి అని మా సీఐని అడగ్గ అన్ని నీకు చెప్పాల, చెప్పింది చేయి లేకపోతే నీపై రిపోర్టు పై అధికారులకు పంపుతానని

చెప్పాడు. దీంతో నేను మార్కాపురం వచ్చి ఏఈఎస్ వద్ద రిపోర్టు చేసుకున్న. ఇక్కడే విధులు నిర్వర్తిస్తున్నాను. ఈ నెల 25న పండుగ సందర్భంగా లిక్కర్ రైడ్ కోసం అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. దీంతో మళ్ళీ ఎర్రగొండపాలెం సీఐ నన్నురమ్మని డ్యూటీ చేయించారు. ఈలోపు జిల్లా టాస్కుఫోర్సు సీఐ, మా సీఐ ఇద్దరు రూంలో మద్యం తాగుతూ నాకు ఫోన్ చేశారు. రేపు ఉదయం 7 గంటలకు మార్కాపురం ఎక్సైజ్ స్టేషన్ వద్ద ఉండు. యాక్షన్లోన్లో భాగంగా ఈనెల 26న గిద్దలూరు వెళ్ళాలి అని చెప్పాడు. దీంతో నేను ఒకరోజు సెలవు కావాలని అడగ్గ మీ సీఐ ఇక్కడే ఉన్నాడు రమ్మని చెప్పటంతో నేను వారు ఉండే రూం దగ్గరకు వెళ్లాను. అక్కడికి వెళ్ళేసరికి మద్యం తాగుతూ ఉన్నారు. ఆ సమయంలో సీఐ శ్రీకాంత్రెడ్డి ఫోన్లో మాట్లాడుతూ వాడు శంకర్నాయక్కు రేపు ఉదయం 7గంటలకు మార్కాపురంలో ఉండమని చెప్పాను. మీరు కూడా అదే చెప్పండి వాన్ని ఉరికేవదలకూడదు, ప్రతిరోజు 7 గంటలకు రమ్మని చెప్పండి అంటూ అవతల అధికారితో మాట్లాడుతుంటే విన్నాను. నేను వెంటనే నేను ఏంచేశాను సార్ ఇంత కక్షకట్టారు నామీద అని ప్రశ్నించగా నన్ను దుర్భషలాడి అవమానపరిచి కులం పేరుతో దూషించాడు. నేను ఈ విషయంపై ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను. అదే సమయంలో సీఐ కూడా పిర్యాదు చేయటంతో నాకు 41 నోటీసు ఇచ్చి పంపారు. ఏ తప్పుచేయక పోయిన నన్ను అధికార, అర్ధబలంను ఉపయోగించి కేసులు పెడుతున్నారు. నాకు న్యాయం చేయాలని నిరసన చేపట్టినట్లు తెలిపారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్ళాను

- మహ్మద్ గౌస్ బాషా, ఎక్సైజ్ ఇనిస్పెక్టర్, ఈఎస్ఎఫ్, మార్కాపురం

మా కానిస్టేబులకు, మా ఎర్రగొండపాలెం సీఐకి మనస్పర్దలు వచ్చాయి. దీంతో శంకరానాయక్ ధర్నాకు కుర్చున్నాడు. ఈ విషయంను అధికారులకు తెలియపరిచాను, వారు పిలిచి మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పారు. సోమవారం సమస్య పరిష్కారమవుతుంది.

జిల్లాలో తగ్గిన నేరాలు

మొదటి పేజీ తరువాయి

దొంగతనానికి గురైన 32 మోటార్ సైకిల్ లను ఓనర్లకు తిరిగి ఇప్పించడం జరిగింది అన్నది. ఎస్సీ ఎస్టీ లకు సంబంధించి 2023లో 223 కేసులు నమోదు కాగా, 2024లో 142 కేసులు మాత్రమే నమోదు అయ్యాయి అన్నారు. అలాగే 2024 సంవత్సరంలో జిల్లాలో 28 గంజాయి కేసులు నమోదు కాక, ఈ కేసులకు సంబంధించి 123 మందిని అరెస్టు చేయడం జరిగిందని, 259. 896 కిలోల గంజాయిని పట్టుకోవడం జరిగిందన్నారు. 2024 లో మొత్తం 581 మిస్సింగ్ కేసులు నమోదు కాగా వాటిలో 478 మందిని గుర్తించడం జరిగిందన్నారు. రోడ్ ఆక్సిడెంట్ కేసులను 2023లో 360 జరగా వాటిలో 402 మంది చనిపోగా 2024లో 358 కేసులు నమోదు కాక వాటిలో 375 మంది మృతి చెందినట్లు తెలిపారు. అలాగే జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. మోటార్ బైకుల హై సౌండ్ సైలెన్సను పీకి వేసి ధ్వంసం చేయడం జరిగిందన్నారు. డ్రోన్ ల ను వినియోగించడం ద్వారా ట్రాఫిక్ ను కంట్రోల్ లో ఉంచగలుగుతున్నామన్నారు. 2024 లో ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేసిన లక్ష 14,770 కేసుల ద్వారా రూ. రెండు కోట్ల నలభై ఐదు లక్షల 35 వేల ఎనిమిది వందల ఇరవై మూడు రూపాయలను ఫైన్ రూపంలో వసూలు చేయడం జరిగిందన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 4,160 నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాలను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నేరాలను అరికట్టటంలో, నేరాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో జిల్లా పోలీసులు ముందంజలో ఉన్నారని ఎస్పీ పేర్కొన్నారు.

భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సులు

తప్పులు గుర్తించామన్నారు. వీటిని సరిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ప్రభుత్వం జవాబుదారీతనంగా ఉంటుందన్నారు. ఈదిశగా ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అధికారులు కూడా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా నందనవనం నుంచి జరుగుమల్లికి దగ్గర దారి కావాలని స్థానికులు కోరగా ఉపాధిహామీ పనులతో తారురోడ్డు. వేస్తామని మంత్రి తెలిపారు. పొలాలకు వెళ్లే డొంకరోడ్లను కూడా బాగుచేయిస్తామని చెప్పారు. మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రతి కుటుంబం పేదరికం నుంచి బయటపడేలా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నందనవనంలో ఇప్పటికే రీసర్వే పూర్తయినందున ప్రస్తుతం జాయింట్ ఎల్.పి.ఎం. ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయన్నారు. గతంలో నిర్వహించిన గ్రామసభలో కూడా దీనిపైనే ఫిర్యాదులు రావడంతో వాటిలో 35 ఫిర్యాదులను పరిష్కరించినట్లు కలెక్టర్ చెప్పారు. రెవెన్యూ సదస్సులు ముగిశాక 45 రోజులలోపు ఈ ఫిర్యాదులన్నింటినీ పరిష్కరిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఇళ్లు, రోడ్డు సమస్యలు కూడా కొందరు ప్రస్తావించారని, వాటిని కూడా నిబంధనల మేరకు పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. లక్ష్మీ ప్రసన్న, తహశీల్దార్ బి. జనార్ధన్, సర్పంచ్ కొమ్మలపాటి సునంద, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వైసీపీ కార్పొరేటర్‌వి అబద్ధపు కేసులు

భవనం నిర్మించారని మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడంతో తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇటువంటి గొడవలు జరగకపోయినా అర్ధరాత్రి రిమ్స్ లో చిరిగిపోయిన బట్టలు తీసుకొని వచ్చి తమ బట్టలు చించి కొట్టారని కేసు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. డివిజన్ పరిధిలో ఓట్లు వేసిన ఓటర్ల నుండే నాన్న రకాలుగా హింసించి డబ్బులు వసూలు చేసిన ఘనత కార్పొరేటర్ దే అన్నారు. జనసేన పార్టీలోకి చేరకపోయిన తాము జనసేన పార్టీ నాయకులు మని చెప్పుకొని ప్రచారం చేసు కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వైసీపీ ప్రభుత్వం కాదని, టిడిపి కూటమి ప్రభుత్వమని తప్పుడు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. త్వరలో కార్పొరేటర్ అవినీతి బాగోతాన్ని బయటపెడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు అంకిరెడ్డి రామ సాయి నాయుడు, దండే సతీష్, కటకపు మనోజ్ కుమార్, దండే హనీ ఫ్,రమణం రమేష్, అంకిరెడ్డి లోకేష్, సింగరాజు పవన్ తేజ,దండే సూరి తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లుకు నివాళుర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం రాజుపాలెం గ్రామంలో మరణించిన తోట వెంకటేశ్వర్లు (65) మృతి పట్ల గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి విచారం వ్యక్తం చేస్తూ వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వారితో పాటు స్థానిక నాయకులు గోడి ఓబుల్ రెడ్డి నివాళులు అర్పించారు.

కల్తీపాలపై అట్టుడిక మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-తాళ్లూరు : గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా సర్వసభ్య సమావేశంలో తహసీల్దార్ దృష్టికి తీసుక వెళు దామనుకున్నా మూడునెలలకు ఓసారి జరిగే స మావేశానికి తహసీల్దార్ రాక పోవటంపై ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్‌ఎంపీపీ, పలు గ్రామాల సర్పంచ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ సమావేశం మందిరం లో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశంఎంపీడీవో కె. సుందరరామయ్య ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈసందర్భంగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ఎంపీపీ ఐ. వెంకటేశ్వరరెడ్డి, పలువురు సర్పంచ్‌లు తహసీల్దార్ మండల సమావేశానికి హాజరు కాక పోవటాన్ని తప్పు బట్టారు. రీసర్వే జరిగిన గ్రామాల్లో రికార్డులు తప్పుల తడలో ఉన్నఆస్తిని అన్నదమ్ములు భాగపరిష్కారం చేసుకుని ఆన్ లైన్ చేయమని మ్యుటే షన్కు దరఖాస్తు చేసుకుంటే రిజెక్టర్ తెమ్మని రెవెన్యూ అధికారులు అంటున్నారని ఎలా సాధ్య మన్నారు. తహసీల్దార్ ఈ సమస్యలపై ప్రజా ప్రతినిధుల సందేహాలను నివృత్తి చేయాల్సి వుండగా డిటీ వచ్చి సభలో ఏమి సమాధానం చెబుతారన్నారు. మూడు నెలలకు ఓసారి జరిగే సమావేశానికి రాకుండా తప్పించుకుంటే రెవెన్యూ సంబంధిత సమస్యలు ఎలా పరిష్కారమవు తాయని ప్రశ్నించారు.

మండల సమావేశాలకు అధికారులు హాజరై తగు పరిష్కార మార్గాలు చూపి తగు న్యాయం జరిగేలాచూడాల్సి'వుండగా గైర్హాజరు కావడం 'మంచి పద్దతి కాదన్నారు.

కల్తీపాలపై అట్టుడిక మండల సర్వసభ్య సమావేశం :

మండలంలోని పలు గ్రామాల్లో పాల డైరీలు ఎక్కువగా పెరిగి నందున కల్తీపాలు తయారవుతూ వున్నాయని దీనిని కట్టడి చేయాలని విఠలాపురం సర్పంచ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి సభ దృష్టికి తీసుక వచ్చారు. ఇళ్లలో పాలు బాగున్నా బయట కాఫీ తాగాలన్నా భయాందోళన చెందాల్సి ఉందన్నారు. కల్తీపాల వల్ల ప్రాణాంతక వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. దీనిపై పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు కల్తీపాల తయారీ దారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో గతంలో కంటే ఎక్కువ పాలు పోసే పాలఉత్పత్తిదారులపై దృష్టి సారించి తగు విచారణ చేస్తే కల్తీ బట్టబయలు అ వుతుందని, వారిపై తగు చర్యలు తీ సుకోవాలని డిమాండ్ చేశారు. నాగంబొట్లపాలెం సర్పంచ్ చిమటా సుబ్బారావు మాట్లాడుతూ అధికారులు పాలడైరీలపై దాడులు చేసి కల్తీపాలు తయారీ జరుగు తున్నట్లు నిర్ధారణ జరిగినా ఆమ్యా మ్యాలు తీసుకుని వదిలి వేయటం జరుగుతుం దే తప్ప ప్రజలకు ఎలాంటి న్యాయం జరుగటం లేదన్నారు. పశువై ద్యాధికారి ప్రతాప్‌రెడ్డి మాట్లా డుతూ సభ్యుల విన్నపాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుక వెళతామన్నారు. మండలానికి రెగ్యులర్ విద్యుత్తు ఏఈని నియమించాలని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుక వచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి, డిప్యూటీతహసీల్దార్ ఇమ్మానియేల్ రాజు, విద్యుత్తు, మండల, హౌసింగ్, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈలు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, హను మంతరావు, వాలి, వైద్యాధికారులు ఖాదర్ మస్తా న్ బి, మౌనిక, మండల పశువైద్యాధికారి ప్రతాప్ రెడ్డి, వ్యవసాయాధికారి ప్రసాద్ రావు, ఎంఈవోలు సుబ్బయ్య, సుధాకర్‌రావు, ఏపివో మురళి. ఈసీ ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడిగా కోటయ్య

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : వైసీపీ జిల్లా గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షుడిగా నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామానికి పోలినేని కోటయ్య నియమి తులయ్యారు. ఈయన గతంలో వైసీపీ మండల సమన్వయకర్తగాను సేవలందించారు. ఎంపీపీ నల్లమలపు అంజమ్మకృష్ణారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొమ్మూరి కనకారావు తదితరులు కేకు కట్ చేసి, కోటయ్యను. అభినందించారు.

యర్రగొండపాలెం ఎస్సైకి రివార్డులు అందజేసిన ఎస్పీ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండ పాలెం మండలంలోని గుర్రపుశాల గ్రామంలో జరిగిన హత్య విషయంలో ప్రతిభ కనపరిచిన సిబ్బందిని జిల్లా ఎస్పీ రివార్డులతో సత్కరించారు. వివరాలకు మండలంలోని గుర్రపుశాల గ్రామంలో నిందితుడు చెన్నయ్య సొంత పిన్నిని హత్య చేసి దానిని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించడానికి ప్రయత్నం చేసి ఉన్నాడు. విషయం తెలుసుకున్న అది అనుమా నస్పదంగా ఉందన్న ఆలోచనతో సిఐ సిహెచ్ ప్రభాకర్ రావు ఎస్సై పి చౌడయ్య, కానిస్టేబుల్ పి భాష వలి, జి అనిల్ కుమార్ విచారణ నిర్వహించి త్వరితగతిన అది రోడ్డు ప్రమాదం కాదు హత్య అని నిరూపితం చేయడంలో జిల్లా ఎస్పీ దామోదర్ వారిని అభినందించారు. మేమేంటోలతో సత్కరించారు.

నాగరాజుకుంట రెవెన్యూ సదస్సుకు 57 అర్జీలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని నాగరాజు కుంట గ్రామంలో శనివారం జరిగిన రెవెన్యూ సదస్సుకు 57 అర్జీలు అందజేసినట్లు డిప్యూటీ తహసీల్దార్ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. పది అర్జీలను అక్కడే పరిష్కరించామని, మిగిలిన 47 అర్జీలను విచారణ చేపట్టి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కామసాని వెంకట సుబ్బారెడ్డి, ఆర్ ఐ మహదేవరెడ్డి, మండల సర్వేయర్ రాజశేఖర్, వీఆర్వోలు కే జానయ్య రమేష్, ప్రతాపరెడ్డి, విలేజ్ సర్వేయర్ వెంకారెడ్డిలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : రెడ్డి సంక్షేమ సేవా సంఘం మార్కాపురం వారి ఆధ్వర్యంలో 2025 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను రెడ్డి సంక్షేమ సేవా సంఘం మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి చేతుల మీదుగా కార్యాలయంలో ఆవిష్కరించారు. గత ఆరు సంవత్సరాలుగా రెడ్డి సంక్షేమ సేవా సంఘం క్యాలెండర్‌కు సహకరించిన ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు రెడ్డి సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోగిరెడ్డి వెంకట నారాయణ రెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి, కుందూరు రమణారెడ్డి, తిరుమలరెడ్డి రామిరెడ్డి, గుంటక భాస్కర్ రెడ్డి, చిట్టి రెడ్డి నరసింహారెడ్డి, వెన్న వెంకట్ రెడ్డి, చదలవాడ రామ్ రెడ్డి కందుల బలరాం రెడ్డి, కందుల లక్ష్మిరెడ్డి, సాదుల యోగి రెడ్డి, రమణారెడ్డి, కొమ్మిరెడ్డి రామకృష్ణారెడ్డి , రమణారెడ్డి మరియు రెడ్డి సంఘం సభ్యులు సోదరులు పాల్గొన్నారు.

లింగంగుంట్లలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని లింగంగుంట్లలో గ్రామ రెవెన్యూ సదస్సు శనివారం మండల తహసీల్దార్ దిలీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి రైతు సమస్యను పరిష్కరించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి,చీకటి వెంకట సుబ్బయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు బూచి రామకోటి రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు బూచి కోటిరెడ్డి,మాజీ సర్పంచ్ కేతిరెడ్డి కొండారెడ్డి, కేతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,నాగేంద్ర, అప్పిచర్ల కాశమ్మ,కేతిరెడ్డి కొండారెడ్డి,మరియు రెవెన్యూ అధికారులు, అంగన్ వాడి టీచర్స్ మహిళలు,అజ్జిదారులు, మరియు తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జవహర్‌బాబుపై దాడికి ఖండన

విశాలాంధ్ర-కొనకనమిట్ల : అన్నమయ్య జిల్లా గాలివీడు మండల పరిషత్ ఎంపీడీవో జవహర్ బాబు పై దాడిని ఖండిస్తూ శనివారం మండల కేంద్రమైన కొనకనమిట్ల మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో డి ఈశ్వరమ్మ మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయాల సిబ్బంది నిరసన తెలిపారు. ఈవో పి ఆర్ డి.శ్రీదేవి ఏపీఓ బులియన రావు, సూపరింటెండెంట్ అబ్దుల్ రహీం, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర-దర్శి : విద్యుత్తు భారానికి కారణమైన వైసీపీ తప్పుడు ఆరోపణలపై డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తీవ్రంగా ఖండించారు. అధికారం కోల్పోయాక ప్రజలు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. వారు అధికారంలో ఉన్న ఐదేళ్లలో పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు, లక్ష కోట్లు ప్రజలపై భారం విధించారు. కమిషన్ కు కక్కుర్తి పడి విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. వారు చేసిన పాపాల పరిహారమే నేడు ప్రజలపై విద్యుత్ భారాలని, ఆ విషయం ప్రజలకు తెలుసని, ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తే నమ్మే పరిస్థితుల్లో లేరని డాక్టర్ లక్ష్మీ వివరించారు. మైలవరం సోలార్ ప్లాంట్ ధ్వంసం చేసింది మీరు కాదా, కమిషన్ల కోసం ట్రూ ఆఫ్ చార్జెస్ అనే కొత్త పదాలను తీసుకువచ్చి, మిగులుగా ఉన్న విద్యుత్తును నాశనం చేసి అధికరేట్లకు విద్యుత్తును కొని ఆదాయం చేసుకున్న చీకటి ఒప్పందాలలో భాగంగానే తప్పని పరిస్థితుల్లో ప్రభుత్వం కొంత మేర విద్యుత్ ఛార్జీలు పెంచాల్సి వస్తే రాద్ధాంతం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో 200 చెల్లించే విద్యుత్ ఛార్జీలు 2000 నుండి 3000 వరకు సామాన్య ప్రజలపై భారం అవుతారని ఆమె వివరించారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ఛార్జీలు ఉండవని చెప్పి దగా చేశారని ఆమె అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 22 మెగావాట్ల అదనపు విద్యుత్తు నుంచి నప్పటికీ... కమిషన్ల కోసం విద్యుత్తును కొనుగోలు చేసి ప్రజలపై భారం మోపిన పాపం వైసీపీది కాదా అని ఆమె ప్రశ్నించారు. విజయసాయిరెడ్డి, జగన్ అండ్ కో చేసిన పాపాల పరిహారమే నేడు విద్యుత్ ఛార్జీల పెంపు అని ఆమె ధ్వజ మెత్తారు. కృష్ణపట్నం పోర్టు విద్యుత్తు ఉత్పత్తికి సిద్ధమైనప్పటికీ వారిని ప్రోత్సహించకుండా, ప్రారంభించకుండా మోకాలు అడ్డు తగిలి అదనపు భారంతో విద్యుత్తును కొనుగోలు చేసి ప్రజలపై భారం అవుతారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై కేసు నమోదవడం, విద్యుత్తు అవకతవకలు అవినీతి బయటపడడంతో ప్రజలను పక్కదారి పట్టించేందుకే ఆందోళనలు పేరుతో దగా చేస్తున్నారన్నారు. సమా వేశంలో దర్శి నియోజకవర్గంలోని తెలుగు దేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మంచి,చెడు స్పర్శలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-వెలిగండ్ల : మంచి,చెడు స్పర్శలపై పిల్లలు అవగాహన కలిగి ఉండాలని,మంచి స్పర్శ సురక్షితంగా అనిపించి ప్రియమైన అనుభూతిని కలిగిస్తుందని ఐ.సి.డి ఎస్ కోఆర్డినేటర్ గధం శ్యామ్యూల్ గెర్షోమ్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మండ్రు రమేష్ బాబు అన్నారు. శనివారం మండలంలోని హుస్సేన్‌పురం ప్రాథమిక పాఠశాలలో బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సహకారంతో గుడ్ హెల్ప్ ఫౌండేషన్,జి.ఎస్ అండ్ జి.డి.కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు మంచి స్పర్శ, చెడు స్పర్శలపై,చైల్డ్ హెల్ప్ లైన్ 1098,ఒన్ నేషన్ ఒన్ నెంబర్ 112 పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల కిడ్నాప్‌లు,లైంగిక వేధింపులు అనేకం చూస్తున్నామని,వాటి నుంచి ఎవరికి వారు కాపాడుకోవాల్సిన అవసరముంద న్నారు. కొందరు తల్లిదండ్రులు పిల్లలకు సున్నితమైన విషయాలను నేర్పేందుకు ఇబ్బంది పడుతున్నారని, అటువంటి వారిలో మార్పు రావాల్సి ఉంద న్నారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు జగన్నాథం నాగేశ్వరావు,కరాటే మాస్టర్ రాజేష్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వినియోగదారులుకు మెరుగైన సేవలే లక్ష్యం

విశాలాంధ్ర-గిద్దలూరు : టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వారి సౌజన్యంతో కాగ్ మెంబర్ వారి ఆధ్వర్యంలో గిద్దలూరు మునిసిపల్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ఉదయం 11 గంటలకు టెలికాం వినియోగ దారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ అవగా హన సదస్సులో ట్రాయ్స్ సి.ఏ.జి మెంబర్ బి. శారద మాట్లాడుతూ టెలికాం వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ లక్ష్యమని అలాగే ముఖ్యంగా అనుచిత వ్యాపార ప్రకటనల నుండి ఇబ్బంది అయితే వినియోగదారుల మొబైల్స్ నుండి స్టార్ట జీరో టైప్ చేసి 1909 ఎస్ఎంఎస్ పంపించి నట్ల యితే మీ మొబైల్ కాల్‌లో ఏడు రోజుల్లో ప్రక టనలు రాకుండా ఆగిపోతాయని తెలియజేశారు. మొబైల్స్ ద్వారా జాగ్రత్తలు వాటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో బిఎస్ఎన్ఎల్ అధికారులు జె. టి .ఓ రాజేష్ మాట్లాడుతూ త్వరలో అన్ని టవర్లకు 3జీ సర్వీసెస్ నుండి 4జీ సర్వీసెస్ ఏర్పాటు చేయబోతున్నామని తెలియజేశారు. అలాగే సైబర్ క్రైమ్ నుంచి వినియో గదారులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ సమావేశంలో పొదుపు మహిళలు మరియు పత్రికా పాత్రికేయులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వెలుగు ఏపిఎం ప్రసాద్ బిఎస్ఎన్ఎల్ అధికారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

29 నుండి శ్రీసాధనలో డిగ్రీ సెమిస్టర్ జవాబు పత్రాల మూల్యాంకనం

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో 29వ తేదీ ఆదివారం నుండి ప్రారంభమవుతుందని ప్రధానాచార్యులు డా. కప్పగంతుల మధుసూదన్ తెలిపారు. బి.ఏ., బి.కామ్., బి.యస్.సి.,బి.బి.ఎ, బి.సి.ఏ కోర్సులకు సంబంధించిన హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, రూరల్ డెవలప్మెంట్, సోషియాలజీ, కామర్స్, బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, బయో కెమిస్ట్రీ, బయో టెక్నాలజీ, మైక్రో బయాలజీ, మేథమాటిక్స్, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్ పేపర్లకు ఆదివారం నుండే మూల్యాంకన సమూహాలు ఏర్పాటుచేయడం జరుగుతుందని క్యాంప్ ఆఫీసర్గా కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్ కుమార్, వాల్యుయేషన్ ఆఫీసర్ డాక్టర్ యమ్. శేషుకుమార్, స్ట్రాంగ్ రూమ్ ఆఫీసర్గా కె పవన్ కుమార్, టీచర్ అసోసియేట్లుగా డాక్టర్ పి.ఆర్.కె. ప్రసాద్, ఓ ఏడుకొండలు, వ్యవహరిస్తారని డా కె.మధుసూదన్ తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరీక్షల అధికారుల నుండి ఉత్తర్వులు పొందిన మార్కాపురంతో పాటు కంభం, బేస్తవారిపేట, గిద్దలూరు, కొమరోలు, దోర్నాల, ఎర్ర గొండపాలెం, దర్శి, పొదిలి, కనిగిరి, పామూరు, దొనకొండ డిగ్రీ కళాశాలల ఎక్సామినర్లు 29వ తేది ఆదివారం నుండి, స్క్రూటినైజర్లు 30వ తేది నుండి గుర్తింపు కార్డు, టీచర్ ప్రొఫైల్లతో క్యాంపుకు హాజరు కావాలని క్యాంపు ఆఫీసర్ శ్రీధర్ కుమార్ తెలిపారు.

పశుగణన నమోదు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టు గ్రామంలో జరుగుతున్న పశు గణన నమోదు కార్యక్రమాన్ని పశువైద్యాధికారిని రాజ్యలక్ష్మి శనివారం పర్యవేక్షించారు. గ్రామంలో ఇంటింటా తిరిగి పశు గణన నమోదు ఆన్‌లైన్‌లో రికార్డులను నమోదు చేశారా అని ఎన్యుమరేటర్లు వరలక్ష్మి, శివాజీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఈ పశుగణన జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. టీడీపీ నాయకులు పరిటాల సుబ్బయ్య, ఏడుకొండలు, పవన్ లక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్లకు అన్యాయం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : అధికార టీడీపీలో ప్రస్తుత పరిస్థితుల్లో తమకు అన్యాయం జరుగుతుందని తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తెలుగుదేశం త్రిపురాంతకం మండల మాజీ కన్వీనర్ ఊట్ల సీతయ్య ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. మండలం నుండి సుమారుగా 30 వాహనంలో తరలి వెళ్తూ మేడాపి టోల్ ప్లాజా వద్ద విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఫలితం శూన్యం అన్నారు. ప్రస్తుతం ఇన్‌ఛార్జి వ్యవహరిస్తున్న గూడూరి ఏరిక్షన్ బాబు తాము ఫోన్ చేసిన స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత పార్టీ వారికి కాకుండా ఈ మధ్య కాలంలో చేరిన వారికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. డీలర్,నీటిసంఘం,ఫీల్డ్ అసిస్టెంట్లు వంటి ఉద్యోగ అవకాశాలను ఎన్నో ఏళ్లుగా పార్టీకి కష్టపడిన వారికి ఇవ్వకుండా వైసిపి వారికే కటబెడుతున్నారు అన్నారు. కొద్ది రోజుల క్రితం తమ పార్టీకి చెందిన వారిపై ఎస్సీ కేసు పెడితే దాని నుండి తప్పించేందుకు ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదన్నారు. ఎలాగోలా వారికి నచ్చచెపుకొని కేసు రాజీ కుదుర్చుకోవడం జరిగింది అన్నారు.గ్రామాల్లో తమ చెప్పిన పని జరగక పోవడంతో తమవెంట వుండే కార్యకర్తలకు తీరని అన్యాయం జరుగుతుంది అన్నారు.ఈ విషయాలు అధిష్ఠానం దృష్టికి తీసుకు వెళ్లేందుకు రాజధానికి 300మంది కార్య కార్యకర్తలు బయలు దేరారు అని అన్నారు. తెలుగుదేశం,జనసేనా కార్యకర్తలు కూడా ఉన్నారని డిప్యూటీ సియం, పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ దృష్టికి సమస్యను తీసుకువెళ్ళి తమకు న్యాయం చేయాలని వేసుకుంటామని తెలిపారు. పార్టీకి సంబంధం లేని, ఎన్నికల్లో వైసిపికి పనిచేసిన వ్యక్తి తమకు న్యాయం జరిగేలా చూస్తామని ఫోన్ చేశారని తెలిపారు.ఫోన్ చేసిన వ్యక్తి ఏ పార్టీకి చెందిన వాడని ప్రశ్నించారు. ఈ తరలి వెళ్ళే కార్యక్రమంలో గుత్త ముర్తయ్య, రవీంద్ర, రంగనాయకులు, ఆనందరావు, సుబ్బారావు, బీమిసెట్టి వెంకటేశ్వర్లు, వేంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస రెడ్డి తెలుగు తమ్ముళ్లు వెళ్ళారు.

పేద విద్యార్థులకు చేయూత

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని సీ నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఐదుగురు షెడ్యూల్ తెగలకు చెందిన పేద విద్యార్థినిలకు శనివారం రోజు యూనిఫామ్‌గా ధరించుటకు పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ యర్రగుడ్డి ప్రభాకర్ వైట్ డ్రెస్‌ను అందజేశారు. అలాగే వారు ప్రతిరోజూ కె.అగ్రహారం నుండి పాఠశాలకు రావటానికి 5 నెలలకు ఆటో ఖర్చుల కొరకు 15వేల రూపాయలు నగదును ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రభాకర్‌కు ప్రధానోపాధ్యాయురాలు కుమారి, ఉపాధ్యాయులు ధన్యవాదములు తెలియజేసారు.

ఏపీటీఎఫ్‌కు ల్యాప్ ట్యాప్ బహూకరణ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్‌పురం మండల శాఖ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు విశేష మైన సేవలందిస్తున్నదని, ఇంకా మెరుగైన సేవలందించేందుకు వీలుగా మండల శాఖ కు అధునాతనమైన ల్యాప్ ట్యాప్‌ను బహూకరించిన రిటైర్ యం ఈ ఓ కే శ్రీనివాసులు, వడ్డెపాలెం టీచర్ కె సౌభాగ్య లక్ష్మిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఏపీటీఎఫ్ సీయస్ పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు జె యస్ ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. శనివారం స్థానిక మెయిన్ స్కూలులో జరిగిన ఏపీటీఎఫ్ సమావేశంలో 70 వేల రూపాయల విలువ గల ల్యాప్ ట్యాప్‌ను దాతలు మండల శాఖకు అంద జేశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ నాయకులు దాతలను ఘనంగా సన్మానించారు.

31లోపు ఉపాధ్యాయులు వివరాలు నమోదు చేసుకోవాలి

షేక్ నాయబ్ రసూల్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఉపాధ్యాయులు ఈ నెల 31వ తేదీ లోపు తమ వివరాలు టీఐఎస్‌లో నమోదు చేసి ఆన్‌లైన్ చేసుకోవాలని జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ తెలియచేశారు. టీఐఎస్ నమోదు ఫారాలు అందచేసి, టీఐఎస్ అప్డేట్ కోసం సులభ ప్రక్రియను ఏపీటీఎఫ్ సబ్ కమిటీ సభ్యుడు చంద్రశేఖర్ ఉపాధ్యాయులకు తెలియచేశారు. అదే విధంగా ఈ సమావేశంలోనే త్వరలో పూర్తి చేయవలసిన ట్యాక్స్ మోడల్ ఫారాలు ఉపాధ్యాయులకు పంపిణీ చేసి, ఉపాధ్యాయులు తమ తమ ట్యాక్స్ వివరాలు సరిగ్గా పూర్తి చేసుకోవాలని, సరైన వివరాలతో టీఐఎస్ ఫారాలు నింపు కోవాలని తెలిపారు. మండల శాఖ అధ్యక్షులు తోట శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీటీఎఫ్ మండల శాఖ ఉపాధ్యాయుల సర్వీస్ విషయాలు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉందని, దీనికి అనుగుణంగా కనిగిరి లో ఉన్న జోనల్ కార్యాలయ నిర్వహణకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. మండల శాఖ ప్రధాన కార్యదర్శి జె యస్ ఆనంద్ బాబు మాట్లాడుతూ జనవరి 11వ తేదీ ఒంగోలులో జరగనున్న కామ్రేడ్ పరమేశ్వరరావు సంస్మరణ సభకు మండల ఉపాధ్యాయులు ఎక్కువ మంది హాజరై విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. అదే విధంగా మండలంలోని ఉపాధ్యాయులు అందరూ ఏపీటీఎఫ్ అధికార పత్రిక ఉపాధ్యాయ చందా దారులుగా చేరాలని కోరారు. సమావేశంలో బీసీవై పార్టీ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన ఏ సంజీవ రాణిని ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఏపీటీఎఫ్ నాయకులు పలు సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ మండల నాయకులు డి సుబ్బ రాయుడు, జి మల్లికార్జున రాజు, కమ్మనేతి వేంకటేశ్వర్లు, హమ్మద్, సునీత దేవి, ఏ సంజీవ రాణి, బత్తుల రవీంద్ర, చంద్రశేఖర్, ఇండ్ల ప్రసాద్, వహీద్, చిన్న నారాయణ, కె రామ సుబ్బారావు, వై శ్రీహరి, పెంచల నరసయ్య, ముప్పాళ్ళ ప్రసాద్, గాలి రవీంద్ర బాబు, డి పున్నమ్మ, మధు బాబు, ఎలికా శ్రీనివాసులు, సరోజినమ్మ , ఎలిజబెత్ , సౌజన్య, కట్టా లక్ష్మి, సాయి, సురేష్, పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు కొనసాగించాలి

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాల్లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాఘవేంద్ర, ఇ.ఓ.ఆర్. డి. కె.అజిత ఎంపీటీసీలు,సర్పంచులు హాజరయ్యారు.ఈ సమావేశంలో మండలంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి గురించి రివ్యూ ఏర్పాటు చేశారు. ఎటువంటి అభివృద్ధి నిర్ణయాలు తీసుకోలేదు. మండల ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను సత్వరమే కొనసాగించాలని ప్రజలకు ఇబ్బంది కలగని విధంగా పలను పూర్తి చేయాలని అన్నారు. మండల కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

మూడు సెంట్లు స్థలం విరాళం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పొదిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల ఆకర్షితులైన బచ్చల కూరపాడు గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్నారై కాసు వెంకటేశ్వర్ రెడ్డి శనివారం పొదిలిలోని మానవతా కార్యాలయాన్ని సందర్శించారు. మానవతా శాశ్విత భవన నిర్మాణ పనులను పరిశీలించారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పొదిలి మానవతా కమిటీ సభ్యులను అభినందించారు. ప్రక్కనే ఉన్న 6 లక్షలు విలువచేసే మూడు సెంట్లు స్థలాన్ని విరాళంగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మానవతా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డిని శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రావణి ఎస్టేట్లోని వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. మానవతా కమిటీ సభ్యులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఓణీల వేడుకలకు వైసీపీ నేతల హాజరు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త కొలకలూరి దేవిడ్ మనువరాలు రజిత ప్రియ ఓణీల వేడుకులకు వైసీపీ నాయకులు హాజరయ్యారు. ఎంపీపీ నల్లమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, వైసీపీ గ్రీవెన్స్ అధ్యక్షుడు పోలినేని కోటయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొమ్మూరి కనక రావు, వైసీపీ నాయకుడు మాదాసు రాంబా బు, మద్దిసాని నాగేశ్వరరావు, కొంజేటి సురేష్ బాబు, కొలకలూరి శ్యాంసన్ కనుమూరి ఆంజనే యులు, వంశీలు హాజరై రజితప్రియను ఆశీర్వదించారు.

మన్మోహన్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకుందాం

ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ

విశాలాంధ్ర-దొనకొండ: దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ స్ఫూర్తిగా తీసుకుని రాజకీయాలు చేద్దామంటూ ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం శనివారం జరిగింది. ముందుగా దివంగత ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి పట్ల సంతాపాన్ని తెలుపుతూ సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ దేశానికి ఎన్నో విశిష్ట సేవలందించటమే కాక, శత్రువులు సైతం నేడు కీర్తించేలా రెండు సార్లు సుపరిపాలన అందించిన ఆయనను స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛమైన రాజకీయాలు చేద్దామన్నారు. మండల ప్రజల సమస్యలు పరిష్కరించేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. రబీ పంటలను తప్పక ఈ పంటలో నమోదు చేసుకోవాలని ఏఓ లక్ష్మీనారాయణ తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న పశు గణనకు ప్రజలు సహకరించాలని, నట్టల నివారణ, బొబ్బల వ్యాధి, గొంతు వాపు వ్యాక్సిన్‌లు పశువులకు అందుబాటులో ఉన్నట్లు పశువైద్యులు దేవారెడ్డినాయక్ తెలిపారు.పోషక లోపాలు, కేన్సర్ మరియు పుట్టకతో వచ్చే వ్యాధులను గుర్తించి చికిత్స అందిస్తామని, 104 సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యురాలు కె.సునీత తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీదేవి, జడ్పీటీసీ సుధాకర్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలు అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర వహించాలి

– జిల్లా పంచాయతీ అధికారి కేఎల్‌ప్రభాకరరావు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : గ్రామ పంచాయతీలు అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషించాలని డీపీఓ కేఎల్ ప్రభాకరరావు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలలో మౌలిక వసతులు కల్పనలో ప్రజల అవసరాలు తీర్చడంలో అందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అమలు పరచడంలో పంచాయతీ కార్యదర్శులు కీలకంగా పని చేయాలని తెలిపారు. శనివారం బాపట్ల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జిల్లాలోని 25 మండలాల పంచాయతీ కార్యదర్శులు, ఇఓపిఆర్ ఆర్డీలుతో డీపీఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. డీపీఓ ప్రభాకరరావు మాట్లడుతూ ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖలో అనేక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేపడుతుందని అందులో భాగంగా స్వర్ణ గ్రామ పంచాయితీ ద్వారా ఇంటి పనులు, నీటి పన్నులు జాబితా తాజాపరచటం, చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాలను మెరుగుపరచడం, పారిశుధ్య కార్యక్రమాలకి పెద్దపీత వేయడం, స్వమిత్వ ద్వారా భూముల రీసర్వే, పల్లె పండుగ, విజిబుల్ వర్క్స్ పేరిట రానున్న సంక్రాంతి పండుగ లోపు రోడ్లు భవనాలు లాంటి వివిధ అభివృద్ధి పను లను పూర్తి చేయాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు అన్నింటిలో ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పంచాయతీ కార్యదర్శులు పని చేయాలన్నారు. చీరాల, బాపట్ల, రేపల్లె డివిల్పిఓలు శివన్నారాయణ, పులిశరత్‌బాబు, పాల్గొన్నారు.

31న పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-చెరుకుపల్లి : ఈనెల 31వ తేదీనే పెన్షన్లు పంపిణీ చేయుచు న్నట్లు మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. మంగళ వారం పెన్షన్దారులందరూ అధికారులకు అందుబాటులో ఇంటి వద్దనే ఉండాలని కోరారు. మొత్తం మండలంలోని 9879మంది పెన్షన్‌దారులకు రూ. 4,24, 65,500లు పంపిణీ జయనన్నట్లు ఆయన తెలిపారు. గత నెల పెన్షన్ తీసుకొని వాళ్లకు రెండు నెలలు కలిపి ఇస్తారని ఆయన అన్నారు. పెన్షన్ పంపిణీగాను 179 సిబ్బందిని నియమించామన్నారు. డిసెంబర్ నెలలో మరణించిన 15 మంది పెన్షన్దారులకు వారి జీవిత భాగస్వామికి పెన్షన్ మంజూరు చేసి వెంటనే ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

రేషన్ సక్రమంగా సరఫరా చేయాలి

విశాలాంధ్ర - అద్దంకి : రేషన్ దుకాణాలకు సక్రమంగ రేషన్ ను సరఫరా చేయాలని చీరాల ఆర్డీవో చంద్రశేఖర నాయుడు అద్దంకి సివిల్ సప్లై గోడౌన్ డిటి కామేపల్లి రామకృష్ణకు సూచించారు. శనివారం ఆయన పట్టణంలోని మార్కెటింగ్ యార్డ్ వద్ద ఉన్న పౌర సరఫరాల శాఖ గోడౌన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బియ్యం నిల్వలను, తూకాలను, స్టాక్ రిజి స్టర్‌ను పరిశీలించారు. ఈ నెలాఖరు కల్లా గోడౌన్ పరిధిలోని ప్రతి రేషన్ దుకాణానికి సక్రమంగా రేషన్, ఇతర నిత్యవసర సరుకులను సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీ చరణ్, ఆర్ఐ శంకర్, వీఆర్వో భాష పాల్గొన్నారు.

జవహర్‌పై దాడికి ఖండన

విశాలాంధ్ర - పర్చూరు : అన్నమయ్య జిల్లా గాలి వీడు మండ లం ఎంపీడీవో జవహర్ బాబు పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వి.ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద కార్యాలయ సిబ్బంది దాడి పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ కార్యాలయంలో చొరబడి ఒక అధికారిపై దాడి చేయడం హేయమైన చర్య అని తెలిపారు. ఇలాంటి చర్యలు జరగకుండా ప్రతి ఒక్కరూ ఖండించాలని చెప్పారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. నిరసన కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నారాయణరావు, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, ఏ.పి. ఎం రామకృష్ణ, ఎంపీడీవో, వెలుగు కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాలి

- 30న ఆర్డీవో కార్యాలయాల వద్ద నిరసన

- వామపక్ష పార్టీ నేతల పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను ఆ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని నామపక్షాల నేతలు డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్య లను ఖండిస్తూ ఈనెల 30వ తేదీ ఒంగోలు, కనిగిరి, మార్కాపురం రెవెన్యూ డివిజనల్ కేంద్రాల వద్ద జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఒంగోలు సుందరయ్య భవన్‌లో శుక్రవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను అవమానకరంగా పార్లమెంట్ సాక్షిగా దూషించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా వామ పక్షాలు నిరసన కార్యక్రమాలకు పిలుపు నిచ్చాయన్నారు. అమిత్‌షా చేసిన వ్యాఖ్య లను ఖండిస్తూ రాష్ట్రంలో పది నామపక్ష పార్టీలు ఈనెల 30న నిరసన కార్యక్ర మాలకు పిలుపునిచ్చాయన్నారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్య దర్శి సిఎస్ విద్యాసాగర్ మాట్లాడుతూ భారత పార్లమెంట్ నిండు సభలో మంత్రి అమిత్ షా తన రాజకీయ ఆర్ఎస్ఎస్ మనస్త త్వానికి అనుగుణంగా అంబేద్కర్ పై అను చిత వ్యాఖ్యలు చేసి అవమానపరిచా దన్నారు. సీపీఐ(ఎంఎల్) జిల్లా నాయకులు ఎంఎస్ సాయి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలు అస్పృశులు, అణగారిన ప్రజలపై పాలక వర్గాలు చేసిన దాడులపై పోరాడా యని, 75 సంవత్సరాల తరువాత కూడా అదే రకమైన దాడులు కొనసాగుతున్నాయన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లూరి మురళి, సీపీఐ నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు. కె. వీరారెడ్డి, సీపీఐ(ఎంఎల్) న్యూడె మోక్రసీ నాయకులు ఎల్.రాజశేఖర్ పాల్గొన్నారు.

పంట నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండల పరిధిలోని రైతులందరూ పంటను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రైతు తన పొలంలో విత్తిన తేదీ రకము తదితర వివరాలతో గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి నమోదు చేయించుకోవాలన్నారు. నమోదు చేయించుకునే సమయంలో రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ కార్డు నకలు బ్యాంక్ అకౌంట్ వివరాలు గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియజేయాలన్నారు. కౌలు రైతులు అయితే గుర్తింపు కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.

గోశాలకు వరిగడ్డి వితరణ

విశాలాంధ్ర - అద్దంకి : పట్టణంలోని వాసవి నగర్‌లో ఉన్న హరి హర గోశా లకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య శాల వైద్యులు డాక్టర్ పొన్నం వెంకట కిరణ్ ఆర్థిక సౌజ న్యంతో శనివారం రూ. 15వేలు విలువ కలిగిన ఒక ట్రక్కు వరి గడ్డిని వితరణ చేశారు. రోటరీఅధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళి సుధాకర్‌రావు, మల్లాది శ్రీనివాసరావు, గోశాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పై ర్యాలీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : భూములు ఉన్న ప్రతి ఒక్కరూ రీ సర్వే చేయించుకోవాలని చీరాల మండల తహశీల్దార్ కె.గోపీకృష్ణ అన్నారు. మండలంలోని చీరాల నగర్ పంచాయితీలో ఉద్యోగులందరితో కలిసి ర్యాలీ నిర్వహించారు. రీ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించారు. భూయజమానులు రీ సర్వే పూర్తి చేసుకుంటే ధ్రువపత్రాలు అధికారులు అందిస్తారన్నారు. రీ సర్వే ద్వారా భూ సమస్యలు పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ దేవతోటి అర్జున్, సర్వే అధికారి ముసలయ్య, సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

– రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి శనివారం చీరాలలో పర్యటించారు. స్థానిక హైదర్ పేట ఎంపీపీ స్కూల్‌ను సందర్శించి రికార్డ్స్ పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం మెనూ పరిశీలించి పాఠశాల సిబ్బంది బాలల పట్ల ఎలాంటి వివక్షత చూపిన, హక్కులకు భంగం కలిగించినా కమిషన్ కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ఉపాధ్యాయులు బాలల భవిష్యత్తుకి పునాదులు వేసే మార్గదర్శకులుగా ఉండాలని, పిల్లల హక్కులకు భంగం కలిగిస్తే వారి మీద జువినల్ జస్టిస్ యాక్ట్ చట్టం ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. పిల్లలు అందరికీ పౌష్టికాహారం అందేలా చూడాలనీ, ఎవ్వరూ రక్తహీనతతో బాధపడకూడదనీ హెచ్చరించారు. అనంతరం చీరాలరోటరీ క్లబ్‌లో చైల్డ్ కమిషన్ మెంబర్ హెూదాలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై రివ్యూ నిర్వహించారు. బాపట్ల జిల్లాలో చైల్డ్ మ్యారేజెస్, ఫోక్స కేసులు పూర్తి స్థాయిలో తగ్గించి బాపట్ల జిల్లాను బాలల స్నేహపూరిత జిల్లాగా తీర్చిదిద్దాలని, అందుకుగాను అన్ని ప్రభుత్వ శాఖల సహకారాలు అందించే విధంగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రొబిషన్ ఆఫీసర్ సౌందర్య, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమా, బాలల సంక్షేమ కమిటీ సభ్యురాలు, ఎస్పై రాజ్యలక్ష్మి, చైల్డ్ కేర్ ఇనిస్ట్యూషన్స్ ఇన్చార్జులు, మేనేజ్మెంట్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సఖి సిబ్బంది, శిశు గృహ సిబ్బంది, బాపట్ల జిల్లాలోని అందరూ సిడిపిఓ, సూపర్వైజర్స్ పాల్గొనడం జరిగింది.

భూముల రీ సర్వే పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలం లోని పూనూరు గ్రామంలో భూముల రీ సర్వేపై తహసిల్దార్ కే రవి కుమార్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ మాట్లాడుతూ సర్వే సమయంలో రైతులు తమకు హక్కుగల రికార్డులతో సర్వేకు హాజరైతే భూమి సరిహద్దులు నిర్ణయిస్తారన్నారు. గతంలో జరిగిన తప్పులు పునరావతం కాకుండా ఉండేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చర్య తీసుకుంటుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బోయపాటి సాంబశివరావు, ఈదల అనిల్, తాళ్లపనేని సుధాకర్ , దుగ్గినేని కోటేశ్వరరావు డిప్యూటీ తహశీల్దార్ విష్ణు, వీఆర్వో సత్యనారాయణ, వసంత రావు పాల్గొన్నారు.

ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - నిజాంపట్నం : మంత్రి అనగాని సత్య ప్రసాద్, టీడీపీనేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిజాంపట్నంలో ముమ్మరంగా జరుగుతుంది. ఈ మేరకు శనివారం నిజాంపట్నంలోని నాయి బ్రాహ్మణ కాలనీలో కూచినపూడి మార్కెట్ యార్డు డైరెక్టర్ కొనికి వెంకట్రావు, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బలిజేపల్లి సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి కొనికి మోహన్‌రావు ఇంటింటికి తిరుగుతూ టీడీపీ సభ్యత్వ నమోదు చేశారు. కొనికివెంకట్రావు మాటాడుతూ టీడీపీ సభ్యత్వం నమోదుతో భద్రత, భరోసా లభిస్తుందని అందుచేత టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు. సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి వారి కుటుంబానికి ఒక భరోసా లభిస్తుందన్నారు. కేవలం రూ.100లు రుసుము చెల్లించి టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవడం ద్వారా అన్ని ప్రభుత్వ పథకాలు అందడంతో పాటు రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. 30తో టీడీపీ సభ్యత్వం నమోదు ముగుస్తున్నందున టీడీపీ కార్యకర్తలు, సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు.

కేశవరప్పాడులో పోలీసుల పల్లె నిద్ర

విశాలాంధ్ర-కారంచేడు : జిల్లా యస్ పి తుషార్ దూడి ఆదేశాల మేరకు ప్రస్తుతం నిర్వహిస్తున్న పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి మండలంలోని కేశవరప్పాడు గ్రామంలో యస్ఐ వి. వెంకటరావు గ్రామస్తులను సమావేశ పరచి నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న అనేక నేరాలు, మోసాలను రూపుమాపి ప్రజలకు ఆనందాన్ని,ప్రశాంతతను కలిగించుటయే లక్ష్యంగా జిల్లా యస్ పి తుషార్ దూడి ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఈ పల్లెనిద్ర కార్యక్ర మాన్ని నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమంలో గ్రామాలలోని ప్రజలం దరూ పాల్గొని అవగాహన కల్పించుకొని పోలీస్ శాఖ వారికి సహక రిస్తూ నేర రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ప్రజలందరూ డిజిటల్ మాధ్యమాలను ఉపయోగించి ఆర్థికలావాదేవీలను నిర్వహించటం జరుగుతున్నందున నేరగాళ్ళు కూడా ఆ వైపుగా తమ దృష్టి సారించి సైబర్ నేరాలకు అధికసంఖ్యలో పాల్పడుతున్నారన్నారు. అపరిచిత ఫోన్ కాల్స్ ద్వారా వారు అడిగే ప్రశ్నలకు సమాధానమివ్వకూడదని తెలియ చేశారు. ముఖ్యంగా ఓటిపి, పాస్‌వర్డ్, ఆధార్ నెంబర్ లాంటి వివరాలు అస్సలు తెలియచేయకూడదని, తెలియని లింకులపై క్లిక్ చేయరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు గ్రామ పెద్దలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

భూముల రీ సర్వేకు సహకరించాలి

విశాలాంధ్ర - బల్లికురవ : భూముల సర్వేకు రైతులం దరూ సహకరించి పొలం హద్దులు తెలపాలని ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు అన్నారు. శనివారం మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామంలో భూముల రీసర్వే పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.రీ సర్వే జరుగు సమయంలో సంబంధింత రైతులు హాజరై పొలానికి సంబంధించిన ధృవపత్రాలు అధికారులకు అందించాలన్నారు. రీసర్వే జరిగే సమయంలో రైతులు భూమిపై హక్కు గల పత్రాలు అధికారులకు ఇస్తే భూమి హద్దులు నిర్ణయిస్తారు అన్నారు.రీసర్వేలో గతంలో జరిగిన తప్పులు పునరావతం కాకుండా అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. రీసర్వే పై గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీ ల్దార్ రవినాయక్, డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్, రీసర్వే డీటీ ప్రహర్ష, సర్వేర్లు, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, నాయకులు మల్లినీడి గోవిందరావు, మండల సుధాకర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - పర్చూరు : భూముల రీ సర్వే అవగాహన ర్యాలీ నిర్వహించామని తహసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. మండలంలోని రమణాయ పాలెం గ్రామంలో రీసర్వే పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. రీసర్వే ర్యాలీలో గ్రామస్తులు, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. రీసర్వే జరుగు సమయంలో సంబంధింత రైతులు హాజరై రీ సర్వేకి సహకరించాలని రెవెన్యూ అధికారులు కోరారు. సర్వే సమయంలో రైతులకు హక్కుగల రికార్డులలతో సర్వే సమయంలో హాజరై భూమి సరిహద్దులు నిర్ణయిస్తారు. కార్యక్రమంలో తహశీల్దార్ బ్రహ్మయ్య, డిటి అరుణ, ఎమ్మార్ఐ ప్రేమ్ కుమార్, వీఆర్వోలు శ్రీనివాసరావు, హుస్సేన్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.A. No. 132 / 2023 in
E.P. No. 44 / 2017 in O.S. No. 157 / 2015

1.దూదేకుల మలాన్‌వలి వైడ్ హౌస్ ఎల్.ఆర్స్
2.దూదేకుల పీరంబి మరియు ఇతరులు
.....పిటీషనర్స్

Vs

1.దిగదారి శ్రీనివాసులు మరియు ఇతరులు
.....రెస్పాండెంట్లు

నోటీసు

To
R2
1. దూదేకుల మహమ్మద్ ఖాసిం @ లాడెన్ @ షేక్ మహమ్మద్ ఖాసిం తండ్రి సులేమాన్, నివాసం ఇంటి నెం.8-22A, నెహ్రూ బజార్, పాత దేవుడీరయ్య హాస్పిటల్ ఎదురు, బెస్తవారి పేట గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పిటిషనర్స్ మీపైన పై నెంబర్ ఇ.పి లో క్లెయిమ్ పిటిషన్ **E.A. 132/2023** ని పైకోర్టు నందు దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటిషన్‌లో మీకు శ్రీకోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీకోర్టు వారు. **తేది: 03-01-2025**కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన **ఉదయం 10.30** గంటలకు మీరు స్వయంగా గాని, లేదా లాయరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై కేసులో మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 03-01-2025

సం/- శ్రీ G.N.నవీన్ కుమార్, అడ్వకేట్
మార్కాపురం, ప్రకాశం జిల్లా.
సెల్ : 9000450215

వైసీపీ పాపాలే... విద్యుత్‌కు శాపం

- కూటమి ప్రభుత్వంపై వైసీపీ అసత్య ప్రచారం
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - మార్టూరు : వైసీపీ ప్రభుత్వ పాపాలే ప్రజలకు విద్యుత్ శాపంగా మారిందని అసమర్థుడికి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని,కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని టీడీపీ పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హితవుపలికారు. విద్యుత్ ఛార్జీలు పెరిగాయంటూ గగ్గోలు పెడుతున్న వైసిపి శ్రేణులకు ఆ శాపం ఆ పాపం మీదేనని హెచ్చరించారు. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదన జగన్ హయాంలోనే జరిగిందని వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే ఛార్జీలు పెంచాలని డిస్కంలు ఈఆర్సీని కోరాయని గుర్తు చేశారు. చార్జీలు పెంచాలంటూ డిస్కములకు సిఫార్సు చేసింది జగన్ కాదా అంటూ ఎమ్మెల్యే ఏలూరి ప్రశ్నించారు. జగన్ చర్యలతో విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం అయిందన్నారు. ఐదేళ్ల లో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి 32 వేల కోట్ల భారం ప్రజలపై మోపింది నిజం కాదా అన్నారు. వైసీపీకి ధర్నాలు చేసే నైతికత లేదని గుర్తు చేశారు. విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రతిపాదన చేసి వైసీపీ శ్రేణులతో ధర్నా చేయించడం సరికాదన్నారు. గత పాలనలో విద్యుత్ రంగంపై జగన్ పెనుభారం మోపారన్నారు. ఈరంగంపై జగన్ దాదాపు రూ.లక్షా 30 వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు. సోలార్, విండ్ ఎనర్జీ పీపీఏలను రద్దు చేసి ఏపీకి 7 వేల మెగావాట్ల విద్యుత్ ను జగన్ అందుబాటులో లేకుండా చేశారని ఆయన తెలిపారు.విద్యుత్ చార్జీల పెంపుతో పాటు ట్రూఅప్ చార్జీలు అంటూ రూ.20 వేల కోట్లు ప్రజలపై భారం మోపింది జగన్ రెడ్డేనని, ప్రజలపై భారం మోపిన జగన్ ఇంటి ముందే ధర్నాలు చేయాలన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపుతో చంద్రబాబుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు గత వైసీపీ పాపాలే కారణమని... అప్పటి ప్రభుత్వమే విద్యుత్ కొనుగోలుకు ప్రతిపాదనలిచ్చిందని, స్వార్థంతోనే విద్యుత్ రంగాన్ని వైసీపీ నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పెద్దలే మోసాలు చేసి.. ర్యాలీలు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడే అర్హత జగన్?కు లేదన్నారు. జగన్ చేసిన పాపాలు కడిగేస్తూ.. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం శక్తివంతమైన, ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందన్నారు. 6 నెలలు తిరక్కుండానే ధర్నాలు అంటూ జగన్ నాటకాలు ఆడుతున్నారన్నారు. జగన్ లంచాలు, అసమర్థ నిర్ణయాల వల్ల కరెంట్ చార్జీల పెంపు రూపంలో ప్రజలపై భారం పడిందన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్ ఇంటి ముందు వైసీపీ నేతలు ధర్నా చేయాలన్నారు. అధిక వడ్డీరేట్ల వల్ల రూ.10,892 కోట్లు నష్టం వచ్చిందన్నారు.సెకి ఒప్పందంలో జగన్ రూ.1750 కోట్లు లంచాలు పుచ్చుకున్నారని అమెరికా కోర్టులో కేసు నమోదు అయ్యిందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఈ సెకి ఒప్పందం వల్ల విద్యుత్ సంస్థలకు ఏడాదికి రూ.3850 కోట్లు మొత్తం 30 ఏళ్లకు లక్ష కోట్లు వినియోగదారులపై భారాలు మోపారన్నారు. జగనే విద్యుత్ చార్జీలు పెంచి ఆయనే ధర్నాలు చేయడం ప్రజలను మోసగించడమే నని చెప్పారు. నేడు రాష్ట్రంలో 20 వేల మెగా వాట్ల విద్యుత్ సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లు చంద్రబాబు పాలనలో నిర్మించినవే. ఇందువల్లనే రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నామని గుర్తు చేశారు. విద్యుత్ ఛార్జీల పేరుతో షాకులు ఇచ్చి శోకాలు పెట్టడం జగన్ కే చెల్లిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలను అన్ని రకాలుగా మోసగించడం వల్లే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని, ఇకనైనా జగన్ తీరు మార్చుకొని ప్రజలను మోసగించే చర్యలకు పాల్పడవద్దని హితవు పలికారు.

వృద్ధులకు భోజన వసతి ఏర్పాటు

విశాలాంధ్ర - మార్టూరు : నిరుపేదలు అయినా, నిరాశ్రయులైన నా అనే వారి యొక్క ప్రేమ ఆప్యాయతలకు దూరమైన వృద్ధుల పట్ల మనం ప్రేమ కలిగి ఉండాలని వారికి మనవంతు సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి.సాగర్ పేర్కొన్నారు.శనివారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ మార్టూరు ఓఆర్‌డబ్ల్యు కె.దుర్గా కుమార్తె కె.సుకన్య (నిత్య)యొక్క జన్మదినం పురస్కరించుకుని మార్టూరులోని వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమలో వృద్ధు లకు భోజనలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బివి సాగర్ మాట్లాడుతూ మనకు వచ్చే సంపాదనలో మన కుటుంబంలో జరిగే శుభకార్యాలను అట్టహాసంగా జరుపుకోవడం ముఖ్యం కాదని ఎవరైతే నిరాదరణకు నిరుపేదలు ఉంటారో వారి మధ్య మన జన్మదినం వేడుకలు జరుపుకొని వారికి మన వంతు సహాయ సహకా రాలు అందించినప్పుడే భగవంతుడు మనకిచ్చిన జన్మ సార్ధకమవుతుందన్నారుహెల్ప్‌టిఐ ప్రోగ్రాం మేనేజర్ డిసిహెచ్ కోటేశ్వరావు మాట్లా డుతూ దుర్గా స్ఫూర్తిగా తీసుకుని మన గృహాల్లో జరిగే శుభకార్యాలు కూడా చేసుకుంటూ నిరుపేదల మధ్య మనం మనకు ఉన్న దానిలో వారికి సహాయ సహకారాలు అందించటమే లక్ష్యం తో పని చేస్తే బాగుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు టి. రిజెక్,హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టీఐ ఎం.ఈ.ఏ.టి అనిల్ కుమార్,ఏఎన్ఎం రాధా,అవుట్ పుట్ వర్కర్లు శ్రావణి, కరుణ, మల్లేశ్వరి, కృష్ణవేణి, దుర్గా పిఈలు సరోజినీ, రమ్య, సామ్రాజ్యం పాల్గొన్నారు.

కృషిబాబు మృతి పార్టీకి తీరని లోటు

- ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల : కామేపల్లి కృషి బాబు మరణం తెలుగుదేశం పార్టీకి వ్యక్తిగతంగా తనకి తీరని లోటు అని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల మండలంలోని నరసాయపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ హైకోర్టు న్యాయవాది కామేపల్లి కృషి బాబు పార్థివ దేహానికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి ఘన నివాళులర్పించి అనంతరం వారి అంతిమ యాత్రలో పాల్గొని ఖుషి బాబు పాడే మోశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయడంలో ముఖ్య పాత్ర పోషించే వారు కృషి బాబు అని అన్నారు. నరసాయపాలెం గ్రామ అభివృ ద్ధికి ఎంతో పాటు పడిన కృషిబాబు ఈ రోజు మన మధ్య లేక పోవడం చాలా బాధాకరం అన్నారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా వుంటుంది అని భరోసా ఇచ్చారు. కార్యక్ర మంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు, బీజేపీ యార్లగడ్డ లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు మానం విజేత, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీ ఢీకొన్న బైక్ ఒకరు మృతి

విశాలాంధ్ర - బల్లికురవ : ఆగి ఉన్న లారీని బైక్ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరు గాయపడిన ఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది.అందిన సమాచారం మేరకు బల్లికురవ సంతమాగులూరు రోడ్‌లోని గ్రానైట్ క్వారీల వద్ద ఆగి ఉన్న లారీని వెనకవైపు నుండి బైక్ ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న వెంకటేష్ అక్కడిక్కడ మృతి చెందగా బైకుపై వెనుక ఉన్న వివేకానంద రెడ్డి తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. తమిళ నాడుకు చెందిన వెంకటేష్ గ్రానైట్ క్వారీలో మేస్త్రిగా పనిచేస్తుండగా, తాడిపత్రికి చెందిన వివేకానందరెడ్డి ప్రొక్లైన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి సమాచారం అందాల్సి ఉంది.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-నరసరావుపేట : స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 'బాల్య వివాహాల నిర్మూ లనపై అవగాహనా సదస్సు జరిగిం దని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నాగమల్లేశ్వరరావు శనివారం తెలియ జేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో చైతన్యం కలిగించేందుకు వ్యాస రచన పోటీలను కూడా నిర్వహించామ న్నారు. ఈ సదస్సుకు గుం టూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీ సెస్ మెంబర్ 'కాంచన' ముఖ్య అతి థిగా పాల్గొన్నారు. బాల్య వివాహాల గురించి విద్యార్థి దశలోనే తెలుసు కో వడం ఎంతో అవసరమని, వివాహం అవ్వాల ంటే భారత రాజ్యాం గం ప్రకారం స్త్రీ అయితే 18, పురుషుడు అయితే 21 సంవత్సరాలు నిండిన వారు అర్హులని తెలియజేశారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ మస్తాన్ షరీఫ్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కరీం మోహిద్దీన్ మాట్లాడుతూ ఇటువంటి అవగాహన సదస్సుల ద్వారా బాల్య వివాహాలను అరికట్టడంతో పాటు, అనేక మందికి ఈ బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను నివారించ వచ్చునని పేర్కొన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ హెచ్ గంగాధరరావు మాట్లా డుతూ ఈ బాల్య వివాహాల నిర్మూలనపై వ్యాస రచన పోటీలలో 78 మంది విద్యార్థులు, ఎన్ఎస్ ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారని, వ్యాస రచన పోటీ లలో పాల్గొని ప్రతిభ కనపరిచిన విద్యా ర్థులు వరుసగా, ఎస్‌కె అఫ్జల్ మోమిన్, ఎం. పూజిత, జి.భాగ్యలక్ష్మి, టి.భార్గవ రామిరెడ్డి లకు ముఖ్య అతిథి కాంచనచే బహుమతి ప్రధానో త్సవం జరిగిందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాగ మల్లేశ్వర రావు, కళాశాల సెక్రటరీ అండ్ కర స్పాండెంట్ కరీం మోహిద్దీన్, మేనే జింగ్ డైరెక్టర్ మస్తాన్ షరీఫ్, ఎన్ఎస్ ఎస్ పిఓ హెచ్ గంగాధ రరావు, వివిధ శాఖల విభాగాధి పతు లు, ఎన్ఎస్ఎస్ వలెంటీర్లు, పాల్గొన్నారు.

30న ఎంటీఎంసీ కార్యాలయం ఎదుట నిరసన

వామపక్ష పార్టీల పిలుపు

విశాలాంధ్ర-తాడేపల్లి : కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఈ నెల 30వ తేదీన తాడేపల్లి ఎంటీఎంసీ కార్యాలయం ఎదుట డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరుగుతుందని వామపక్షాల నాయకులు శనివారం తెలిపారు. ఈ మేరకు తాడేపల్లి సీపీఎం కార్యాలయంలో మేకా అమరా రెడ్డి భవన్‌లో సీపీఎం, సీపీఐ, ఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నిర్ణయం చారు. ఈ సందర్భంగా సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి బూరగ వెంకటేశ్వర్లు, ఎంఎల్ పార్టీ నాయకులు కె.ఆదినారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకుపోవడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. కేంద్ర మంత్రి అమిత్‌షా రాజ్యాంగంపై గౌరవం లేదని విమర్శిం చారు. అమిత్ షా వెంటనే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 30వ తేదీన జరిగే కార్యక్రమానికి ప్రజాతంత్ర వాదులు, లౌకికవాదులు, మేధావులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులు వేముల దుర్గారావు, డీవీ భాస్కర్‌రెడ్డి, కె.బాబురావు, డి.విజయ్ బాబు, కె.మేరీ, దేవకుమారి పాల్గొన్నారు.

తపాలా కార్యాలయం నిర్మాణానికి కదలిక

విశాలాంధ్ర-దాచేపల్లి : పాతికేళ్ళుగా పడకన పడిన దాచేపల్లిలో తపాలా కార్యాలయం నిర్మాణానికి గాను కొంత మేర కదలిక వచ్చినట్లు తెలిసింది. 1980 ప్రాంతానికి పూర్వం దాచేపల్లి లో కార్యాలయం నిర్మించడానికి స్థలం మంజూరు చేయాలని కోరుతూ తపాలా శాఖ ఉన్నతాధికారులు అప్పటి గ్రామ పంచాయతీ పాలకులు, అధికారులకు దరఖాస్తు చేశారు. దాంతో గ్రంథాల యం పక్కనున్న పది సెంట్ల స్థలాన్ని గ్రామ పంచాయతీ కేటాయించింది. ఫలితంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అప్పటి మార్కెట్ రేటు ప్రకారం పంచాయ తీకి ధర చెల్లించి తపాలా శాఖ ఆ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించు కుంది. దాని తర్వాత అందులో కార్యాలయం నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం దాదాపు కోటి రూపాయలు మంజూరు చేసింది. ఆ తర్వాత వివిధ కారణాలతో నిర్మాణానికి నోచుకోలేదు. సకాలంలో పనులు చేయకపోవ డంతో ఆ నిధులు వెనక్కు వెళ్ళాయి. ఆ తర్వాత పనులు పడకనపడ్డాయి. దాదాపు 25 సంవత్స రాలు గడిచిపోయాయి. ఇప్పుడు తాజాగా మళ్ళీ కదలిక వచ్చింది. నరసరావుపేట పోస్టల్ సూపరింటెండెంట్ వెంకటస్వామి ఇటీవల దాచేపల్లి వచ్చి తహశీల్దార్ కుటుంబరావు, నగర పంచాయతీ కమిషనర్ ఎంవీ అప్పారావును మర్యా ద పూర్వకంగా కలిశారు. పోస్టల్ శాఖ అమలు చేస్తున్న పథకాల గురించి ఆ రోజు జరిగిన రెవెన్యూ సభలో అధికారులకు వివరించారు. తపాలా స్థలంలో కార్యాలయం నిర్మాణా నికి కూడా సమీపంలో పనులు చేపట్టనున్నట్లు సూచన ప్రాయంగా చెప్పినట్లు తెలిసింది.

దిగ్విజయంగా ధనుర్మాస వ్రత మహోత్సవాలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరిలోని ఆత్మకూరు బాపూజీ విద్యాలయంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ధనుర్మాస వ్రత మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ వ్రత మహోత్సవాలు శనివారం నాటికి 13వ రోజుకు చేరుకున్నాయి. ధార్మిక చైతన్య సదస్సు, ప్రసాద వితరణ జరిగింది. గోదాదేవికి దీక్షాపరులు, భక్తులు సారె 500 మందితో సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్‌స్వామి భక్తులను దీవించి పండ్లు ప్రసాదంగా అందజేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు, కూచిపూడి నృత్యాలు అత్యంత వైభవంగా ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ మహోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఈ ప్రాంతమంతా జైశ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగింది. త్రిదండి చిన్న జీయర్‌స్వామి భక్తి వచనాలను భక్తులు ఎంత శ్రద్ధతో ఆలకించారు. ఈ మహోత్సవ కార్యక్రమాలను బాపూజీ విద్యాలయం అధినేత, యర్రాకుల తులసిరామ్ యాదవ్ పర్యవేక్షిస్తున్నారు.

సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలి: డీఎస్పీ

విశాలాంధ్ర-బొల్లాపల్లి : గ్రామీణ ప్రాంత ప్రజలు సైబర్ నేరగాళ్ల నుంచి అప్రమత్తంగా ఉండాలని, అలాగే డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నరసరావుపేట డీఎస్పీ కె.నాగేశ్వరరావు హెచ్చరించారు. సంవత్సరాంత తనిఖీలో భాగంగా శనివారం వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండల పరిధిలో గల బండ్లమోటు పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. తనిఖీ కార్యక్రమంలో భాగంగా బండ్లమోటు పోలీస్ స్టేషన్ క్రైమ్ రికార్డులను, కేసుల సీడీ ఫైల్స్‌ను ఆయన తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ ఎస్ఐకి పలు ఆదేశాలు జారీ చేశారు. పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'మీతో మేము' కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన వర్టికల్ టెలివిజన్ ద్వారా బొల్లాపల్లి మండల ప్రజ లకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల జోరుగా సాగుతున్న సైబర్ నేరాలు పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అమాయక ప్రజలను బ్లాక్‌మెయిల్ చేయడం ద్వారా, ఆశలు రేకెత్తించడం ద్వారా ఆర్థిక దోపిడీకి పాల్పడుతూ మోసాలు చేస్తున్నారని, వీరి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. గుర్తుతెలియని నెంబర్ల నుంచి వచ్చిన లింకులను ఓపెన్ చేయవద్దని పోలీస్ స్టేషన్ నుంచి లేదా కోర్టు నుంచి లేదా సైబర్ పోలీసు కార్యాలయం నుంచి ఫోన్ చేస్తున్నట్లు అబద్దాలు చెప్పే వారికి ఎవరు కూడా నగదు చెల్లించవద్దని అటువంటి ఫోన్ కాల్ వస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మండలంలో ప్రజలు అల్లర్లకు పాల్పడకుండా సామరస్యంతో కలిసిమెలిసి జీవించాలని, ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ నాగేశ్వరరావు హెచ్చరించారు.

31న పెన్షన్ల పంపిణీపై సూచనలు

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీఓ శివప్రసాద్ అధ్యక్షతన ఈ నెల 31న జరిగే పెన్షన్లు పంపిణీ కార్యక్రమంపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన బ్యాంకులో డబ్బులు డ్రా చేసుకుని 31వ తేదీ తెల్లవారుజామున 5:30 గంటల కల్లా అన్ని క్లస్టర్లలో పెన్షన్లు పంపిణీ జరగాలన్నారు. పెన్షన్లు పంపిణీ సమయంలో పెన్షన్ పంపిణీదారులకు సెలవులు ఇవ్వబడవన్నారు. పెన్షన్లు పంపిణీ కార్యక్రమా నికి ముఖ్యమంత్రి చంద్రబాబు పల్నాడు జిల్లాకు వస్తు న్నారని, అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆ రోజే నూరు శాతం పంపిణీకి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ పీహెచ్ సత్యప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వీఓఏలను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : యానిమేటర్ల సమ స్య లను తక్షణమే పరిష్కరించాలని సీఐ టీయూ నాయకుడు తెలకపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక ఏపీఎంకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా సమాఖ్య లో 15 సంవత్సరాలుగా పని చేస్తున్న యానిమేటర్లను అన్యాయంగా ఆరు నెలల కితం విధుల్లో నుంచి తొలగించి నట్లు పేర్కొన్నారు. వారందరినీ తక్షణమే విధుల్లోకి తీసుకోని, బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

క్రీడలతో మానసికోల్లాసం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నందు 6వ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ మీట్ శనివారం జరిగాయని మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఏపీ అధ్యక్షులు షేక్.లాల్ వజీర్ పేర్కొన్నారు. ఈ మీట్‌కు 607 మంది మహిళలు, పురుషులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం, 5 కి.మీ పరుగు పందెం, 1500 మీటర్లు, 800 మీటర్లు, 200 మీటర్లు, 110హెచ్ పరుగు పందెం, డిస్కస్ పోటీలు జరిగాయి. ఈ మీట్‌కు స్థానిక ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రతి రోజూ ఆటలలో పాల్గొనటం వల్ల శరీర ధారుఢ్యం పెంపొందటంతో పాటు మానసిక ఆనందం కలుగుతుందన్నారు.

ప్రజా సమస్యలపై పోరు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాల స్ఫూర్తి తో రానున్న కాలంలో ప్రజా సమస్యలపై మరి ంత విస్తృతమైన పోరాటాలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని ఆ పార్టీ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. గుంటూరు శారదాకాలనీలో సీపీఐ శత వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థూపం సెంటర్ పార్టీ పతాకాన్ని కోట మాల్యాద్రి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలోనే కాకుండా దున్ను వానికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేయించిన ఘనత సీపీఐకే దక్కుతుందని అన్నారు. సీపీఐ సాగించిన పోరాటాల ఫలితంగా భూ సంస్కరణలు తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ 48వ డివిజన్ కార్యదర్శి ఇరిగినేని వెంకటేశ్వర్లు, 50వ డివిజన్ కార్యదర్శి రవీంద్రబాబు, నరసింహారావు, పొన్నయ్య, నరసింహారావు, మాల్యాద్రి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటిని వృధా చేయరాదు

విశాలాంధ్ర - విను కొండ : పట్టణంలో పబ్లిక్ తాగునీటి కుళా యిలపై శనివారం మున్సిపల్ కమిషనర్ ఎం.సుభాష్ చంద్రబోస్ దృష్టి పెట్టారు. పలు ప్రాంతా లలో కుళాయిల నీరు వృధాగా పోవడం గమనించిన ఆయన ఆయా ప్రాంత ప్రజలను ప్రశ్నిస్తూ తమ సిబ్బం దికి కూడా తగు సూచనలు చేశారు. తాగునీరు సరఫరా వేళలు తెలుపుతూ ప్రజలు తాగునీరు పట్టుకోగానే నీటి సర ఫరా ఆపివేయాలని మున్సిపల్ అధికారులను సిబ్బం దిని కోరారు. గతంలో తాగునీటి సమస్య ఉండేదని, నేడు ఏ ప్రాంతంలో కూడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని, అయితే తాగునీటిని సద్వినియోగం చేసు కోవడంలో ప్రజలు అశ్రద్ధ చూపుతున్నారని కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు.

రేపు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంతో పాటు ప్రత్యేక బడ్జెట్ సమావేశం సోమవారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు. మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు హాజరుకావాలని కోరారు.

అశ్రునయనాలతో ఏఎస్సై కొండయ్య అంతిమ యాత్ర

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎఎస్సైగా విధులు నిర్వహిస్తున్న దాసరి కొండయ్య ఈనెల 25వ తేదీన బుధవారం ప్రమాదవశాత్తు మృతి చెందారు.దాసరి కొండయ్య మృతి పట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి సంతాపం తెలియజేశారు.దాసరి కొండయ్య పార్థివ దేహాన్ని శని వారం చీరాల పట్టణం ఆనందపేటలోని వారి స్వగృహంలో చీరాల 2వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగభూషణం,బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అహ్మద్ జానీ,వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాసరెడ్డి ఇతర పోలీసు అధికారులు,సహ ఉద్యోగులు పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. దాసరి కొండయ్య 1982 సంవ త్సరంలో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించి ఎఎస్సైగా పదోన్నతి పొంది ప్రస్తుతం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ అకాలముగా స్వర్గస్థులైనారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రగాఢ సానుభూతి తెలి పారు. ఆయన కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుం దని, శాఖాపరంగా కుటుంబానికి రావాల్సిన అన్ని రకాల పరిహారాలు, రాయితీలు సకాలంలో అందించడానికి కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు.తీవ్ర శోకసంద్రంలో వున్న దాసరి కొండయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి,దగ్గరుండి పోలీస్ శాఖ అధికార లాంఛనాలతో పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించాలని చీరాల 2వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగ భూషణం,బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అహ్మద్ జానీలను ఎస్పి ఆదేశించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎఎస్సై పార్థివ దేహానికి పోలీస్ అధికారులు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.దాసరి కొండయ్య కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు రూ.25,000 నగదును వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాసరెడ్డి అందజేశారు.అనంతరం శృంగార పేట సమీపంలో గల స్మశాన వాటికలో పోలీస్ శాఖ అధికార లాంఛనాలతో ఏఎస్సై కొండయ్య పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

రంజిత్‌కి పీహెచ్‌డీ ప్రధానం

విశాలాంధ్ర - బాపట్ల : మండలంలోని చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన కాపు వెంకట కమలాకరరావు, పద్మల కుమారుడు ఫార్మా శాస్త్రవేత్త కాపు రంజిత్ మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్సిటీ నుంచి డెవలప్‌మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ ఆర్‌పిహెచ్ పిఎల్సి మెథడ్స్ ఫర్ సెలెక్టెడ్ యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడిఎంట్స్ అండ్ డోసేజ్ ఫార్మ్స్ అనే అంశంపై జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన శాస్త్రవేత్త, బాపట్ల ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తలశిల గోపాలకృష్ణ మూర్తి,మార్గదర్శకత్వంలో పిహెచ్.డి పట్టా పొందారు.రంజిత్ తన పరిశోధనల్ని పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో రీసెర్చ్ ఆర్టికల్స్‌గా ప్రచురించారు.డాక్టర్ కాపు రంజిత్ గతంలో ప్రముఖ ఫార్మా కంపెనీలైన సాప్కో అరబిందో,అపోటెక్స్‌లలో అనలిటికల్ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ సీనియర్ శాస్త్రవేత్తగా పనిచేశారు. బాపట్ల కాలేజీ ఆఫ్ ఫార్మసీలో కొంతకాలం ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, ఎనాలిసిస్ అసోసియేట్ ప్రొఫెసర్, హెచ్ఓడిగా పనిచేశారు.ప్రస్తుతం విశాఖ పట్టణంలోని సయోన్స్ ఫార్మస్యూటికల్స్ యూనిట్-2లో క్వాలిటీ అస్యూరెన్సు విభాగంలో జనరల్ మేనేజర్‌గా పనిచే యుచున్నారు. పిహెచ్.డి పట్టా పొందిన రంజిత్‌కు సయోన్స్ ఫార్మస్యూటికల్స్ యాజమాన్యం,బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ కార్యవర్గం,బాపట్ల ఫార్మసీ కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, పలువురు బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

పాఠశాలను సందర్శించిన ఎంఈఓలు

విశాలాంధ్ర-వేమ్వారిపేట : మండలంలోని గంటా పురం ప్రాథమికోన్నత పాఠ శాలను ఎంఈఓ లు కె. కాశయ్య, సీవీ రమణారెడ్డిలు శనివారం సందర్శించారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిం చాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. రవీంద్రబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ శత వార్షికోత్సవం

విశాలాంధ్ర - వేటపాలెం : సీపీఐ పార్టీ శతాబ్ది ఉత్సవా లను పురస్కరించుకుని మండలంలోని కొత్త రెడ్డిపాలెంలో పార్టీ నాయకులు అక్కల కృష్ణారెడ్డి సీపీఐ పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. అనంతరం వేటపాలెం సెంటర్లో సీపీఐ నాయకులు షరీఫ్ జండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాపట్ల జిల్లా సీపీఐ కార్యవర్గసభ్యులు బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పార్టీ స్థాపించి వంద సంవత్సరాలు చేరుకున్న సందర్భంగా అన్ని రాష్ట్రాలలో గ్రామ గ్రామాన జండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరుగు తున్నాయన్నారు. వంద ఏళ్లుగా పేదలకు,బడుగు బలహీన వర్గా లకు, కాంట్రాక్ట్ కార్మికులకు, నిరు ద్యోగుల పక్షాన అండగా ఉండి పోరాటాలు కొనసాగించిందన్నారు. వంద సంవత్సరాల గల పార్టీగా భారత కమ్యూనిస్టు పార్టీ ఎంతో ఘనత దక్కించుకుంద న్నారు.30వ తారీకున చీరాలలో శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయని ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ హాజరు కానున్నారని తెలిపారు. పేదబడుగు బలహీనవర్గాలు, నిరుద్యో గులు, కర్షక కార్మికుల సమస్యల పరిష్కారాల కొరకై ఎలా ముం దుకు సాగాలన్న దానిపై ప్రణాళిక రూపొందిస్తామన్నారు.ఈ శత జయంతి ఉత్సవాలకు అందరూ హాజరుకావాలని ఆయన కోరారు. నియోజకవర్గ కార్యదర్శి సిహెచ్ ప్రకాష్, వేటపాలెం మండల కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, సీపీఐ నాయకులు పున్నయ్య, శివయ్య, దుర్గాప్రసాద్, అక్కల నాగమణి, యానాదమ్మ, రామేశ్వరం కుమారి, చింత శ్యామల తదితరులు పాల్గొన్నారు.

కులగణనపై సామాజిక తనిఖీ

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 31వ తేదీ వరకు షెడ్యూలు కులాల కులగణనపై సామాజిక తనిఖీ నిర్వహించి, అభ్యంతరాలు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ వెంకట మురళి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.షెడ్యూలు కులాల కులగణన వివరాలను గ్రామ,వార్డు సచివాలయాల్లో ప్రదర్శించామని దీనిపై వచ్చే అభ్యంతరాలను వచ్చే 6వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. కుల గణన తుది వివరాలను వచ్చే నెల 10న సచివాలయాల్లో ప్రదర్శిస్తామని తెలిపారు.కులగణనపై వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులు మూడు దశల్లో తనిఖీలుంటాయన్నారు.పేరు,ఆధార్ నెంబరు, పుట్టిన తేదీ, వయస్సు, ఉపకులం, మరుగుదొడ్డి, తాగునీటి సౌకర్యాలు, విద్యార్హత, వృత్తి,వ్యవసాయం వంటి వివరాలను సచివాలయాల్లో ప్రదర్శిస్తారని వివరించారు.పౌరులు నుంచి వచ్చిన అభ్యంతరాలను వి.ఆర్.ఓ క్షేత్ర స్థాయిలో వాస్తవాలను పరిశీలించి, ఆర్.ఐకి నివేదిస్తారన్నారు.వీటిని ఆర్.ఐ పరిశీ లించి తహశీల్దారుకి సమర్పిస్తారు.అనంతరం తహశీల్దారు, వీఆర్ఓ, నివేదికలలోని వివరాలను పరిశీలించి,తుది ఆమోదం తెలిపి, వివరాలు భద్రపరుస్తామని తెలిపారు.ఈ వివరాల్లో ఖచ్చితత్వాన్ని పెంపొందించేందుకు సహాయ సాంఘిక సంక్షేమ అధికారులతో 50 మంది వివరాలను తనిఖీ చేస్తారని,సామాజిక తనిఖీ విధానాన్ని జిల్లా కలెక్టరు, ఆర్డీఓలు,ప్రత్యేక అధికారులు పర్యవేక్షిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

రెవెన్యూ సదస్సులో గ్రామస్తుల అర్జీ

విశాలాంధ్ర-తాళ్లూరు : కొండభూమికి అక్రమ రికార్డులుసృష్టించిన రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తహసీల్దార్ కె.సంజీవ రావుకు వినతి పత్రం అందజేశారు. వెలుగువారిపాలెం గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఎంతో కాలంగా గ్రామంలో పశు వుల, గొర్రెలు, మేకల పెంపకందార్లు ఆకొండకు జీవాలను మేత మేపుకు తోలుకుని వెలుతు ంటారన్నారు. కొండను తమ ఇష్టాను సారం రోడ్డు నిర్మాణసంస్థవారు తవ్వి గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తున్నందున కొండ నామ రూపాల్లేకుండా పోతు న్నదన్నారు. భవిష్యత్తు మేత మేపుకు ఇబ్బందిగా వుంటుందని, అక్రమ గ్రావెల్ తరలించకుండా తగుచర్యలు చేపట్టాలని విన్నవిస్తూ వినతిపత్రం అందజేశారు. అదే కొండకు గ్రామంలో 6గురు వ్యక్తులు అ క్రమంగా పట్టాలు పొందేదుకు నకిలీ రికార్డులు సృ ష్టించారని వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని, నకిలీ రికార్డులు సృష్టించే దుకు సహకరించిన తహసీలార్ కార్యాలయ ఉద్యోగిపై తగుశాఖ పరచర్యలు తీసుకోవాని, వారిపై కేసులు నమోదు చేయా లని గ్రామస్తులు తహసీల్దార్ కు లిఖిత పూర్వక ఫిర్యాదు అందజేశారు. రెవెన్యూ సమస్యలపై 13 దరఖాస్తులు అందజేశారు. వీఆర్వో శివారెడ్డి, నాయకులు శాగం కొండారెడ్డి, ఎం బ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

షెడ్యూల్ కులాల వర్గీకరణపై విచారణ

విశాలాంధ్ర - బాపట్ల : షెడ్యూల్ కులాల వర్గీకరణపై విచారణ నిమిత్తం ఈ నెల 30 తేదిన ఉదయం 10 గంటలకు గుంటూరు జిల్లాలోని గుంటూరు కలెక్టరేట్,డిఆర్సి మీటింగ్ హాలులో ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా వారి ఆద్వర్యంలో జరుగు షెడ్యూల్ కులాల వర్గీకరణపై అభ్యంతరాలు స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాల పునర్విభజన జరిగినప్పటికీ ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని వ్యక్తుల,ప్రజలు, ఉద్యోగులు, వివిధ కుల సంఘాల నాయకులు నుంచి అభిప్రాయాలు,వినతులను కమిషన్ స్వీకరిస్తారని వివరించారు. కమిషన్‌కు నేరుగా సమర్పించలేని వారు గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయం మొదటి అంతస్తు,కోనేరు లక్ష్మయ్య వీధి,మొగల్రాజ పురం విజయవాడ- 520010,ఎన్టీఆర్ జిల్లా,ఆంధ్రప్రదేశ్ చిరునామాలో ఇవ్వ వచ్చని తెలిపారు. కార్యాలయ ఉదయం 10 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పని చేస్తుందని, వ్యక్తిగతంగా లేదా తిరుగు రసీదుతో కూడిన రిజిస్టర్ పోస్టుల ద్వారా పంపవచ్చని సూచించారు.

రాజనీతిజ్ఞుడు మన్మోహన్ సింగ్

విశాలాంధ్ర-గుంటూ రు వైద్యం : ప్రపంచం మెచ్చిన ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు మన్మో హన్ సింగ్ అని, దేశాన్ని సమస్యల సుడిగుండం నుండి గట్టెక్కించిన గొప్ప మేధావి అని రాజ్యాంగ చరచ వేదిక కార్యదర్శి అవధానుల హరి అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంస్మరణ కార్యక్రమం జరిగింది. అవధానుల హరి మాట్లాడుతూ ప్రధానిగా మన్మోహన్ సారథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ మరింతగా పరుగులు పెట్టిందని, మన దేశం అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింద న్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, సమాచార హక్కు, విద్యా హక్కు వంటి చారిత్రాత్మక చట్టాలు రావడంలో మన్మోహన్ సింగ్ కృషే ప్రధానమన్నారు. విద్యావేత్త ఆర్.వి సింగరయ్య మాట్లాడుతూ నిజాయితీకి మచ్చలేని వ్యక్తిత్వానికి ప్రతీక మన్మోహన్ సింగ్ అని, ప్రజా జీవితంలో నాయకులు పాటించాల్సిన విలువలకు ఆయన బెంచ్ మార్క్‌గా నిలిచారన్నారు. గాంధేయవాది అమృత ఇందుశేఖర్ మాట్లాడుతూ అంతపట్టని మన్మోహన్ ఆలోచనల లోతు దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టిందన్నారు. నివాళులర్పించిన వారిలో సదాశివం, మల్లేశ్వరరావు, వెంకటరత్నం తదితరులు ఉన్నారు.

ముగిసిన ఆధార్ క్యాంపులు

విశాలాంధ్ర-తుళ్లూరు : మూడు రోజులుగా మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపులు శనివారంతో ముగిశాయి. క్యాంపులో 220 ఆధార్ కార్డులకు సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.శిల్పా తెలిపారు.